మార్గం.. సుగమం

గ్రామాల రహదారులకు మోక్షం
అందుబాటులో వచ్చిన రవాణా సౌకర్యం
ఆనందంలో గిరిజనం

మండలం: అరకులోయ	
పంచాయతీలు:	14
గ్రామాలు:	290
జనాభా:	39,400

దశాబ్దాల తరబడి మన్యంలో రహదారులు అభివృద్ధికి నోచుకోలేదు. ఒక నాడు గతుకుల రోడ్లలో పల్లె బతుకులు చితికిపోయేవి. గత టీడీపీ ప్రభుత్వం ఏజెన్సీలో రహదారుల అభివృద్ధిని గాలికి వదిలేస్తే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో 'మార్గం' సుగమం అయింది. ఛిద్రమైన రోడ్ల స్థానంలో అద్దంలాంటి రహదారులు ఏజెన్సీలోని శివారు ప్రాంతాల్లోనూ దర్శనమిస్తున్నాయి. దశాబ్దాల కల సాకారమవడంతో గిరిజనులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



మొరిగూడ తారురోడ్డు



అరకులోయ రూరల్: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత పల్లెల్లో పట్టణాల్లో రహదారులకు మోక్షం కలిగింది. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఏజెన్సీలో అన్ని ప్రాంతాల్లో రహదారులు దారుణంగా ఉండేవి. గతుకులు రోడ్లు ఛిద్రమై ప్రమాద కారకాలుగా దీనావస్థలో ఉండేవి. సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఏన్నో ఏళ్లగా పరిష్కారం కానీ మట్టి రోడ్లకు విముక్తి కలిగింది. శివారు ప్రాంతాల్లో సైతం రహదారులు అభివృద్ధి చెందాయి. చాలా ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిగింది. పలు గ్రామాలకు ఆర్టీసీ సర్వీసులు నడుస్తున్నాయి. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని చాలా గిరిజన గ్రామాలు రహదారులు మెరుగుపడడంతో రవాణా అందుబాటులోకి రావడంతో స్థానిక గిరిజనులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

మండలంలోని గత ఆరు నెలల్లో సుమారు 10 పంచాయతీల్లో రూ.29కోట్ల నిధులతో రహదారులు నిర్మించినట్టు అధికారులు చెబుతున్నారు. చాలా చోట్ల రహదారులు రావడంతో గృహాలు, ఇతరత్రా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. రోడ్డు సౌకార్యంతో వాహనాదారులు లబ్ధి: రోడ్డు సౌకార్యం కలగడంతో ఆటోలు, వ్యాన్‌లు, జీపులు తదితర వాహనాలు కొనుగోలు చేసి నిరుద్యోగ యువకులు లబ్ధి పొందుతున్నారు. మారుమూల గ్రామాల్లో గిరిజనులు వ్యవసాయ ఉత్పత్తులను వేర్వేరు ప్రాంతాలకు తీసుకెళ్లి విక్రయిస్తున్నారు.



ముసిరిగుడ-బోరిగుడ



బట్టివలస-సరుబెద్ద రోడ్డు



కాగువలస-ఉరుములు వరకు జరుగుతున్న రోడ్డు పనులు



బొండం రోడ్డు



ఇరగాయి-సివరి గ్రామం వరకు జరుగుతున్న రోడ్డు పనులు

రహదారులు నిర్మించిన ప్రాంతాలివీ..

- సుంకరమెట్ట నుంచి కటికి జలపాతం వరకు రూ.7.20కోట్లతో రహదారి నిర్మించారు.
- లోతేరు జంక్షన్ నుంచి డప్పుగూడ వరకు రూ.5.70కోట్లతో రహదారి నిర్మించారు.
- జనంగూడ నుంచి దాబుగూడ, సంఘంవలస, కినంగూడ రింగురోడ్డు నిర్మాణానికి రూ.6కోట్లు మంజూరయ్యాయి.
- బట్టివలస నుంచి సరుబెద్ద వరకు రూ.4కోట్లతో రోడ్డు నిర్మించారు.
- చంపగూడ-మొరిగూడ వరకు రూ.4కోట్లతో పనులు చేశారు.

సీఎం జగనన్నకు రుణపడి ఉంటాం



మాలంటి మారుమూల గ్రామలకు రోడ్డు వేస్తారని అనుకోలేదు. ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాకు మాట ఇచ్చి నిలబెట్టుకున్నారు. మా గ్రామానికి రోడ్డు వేయడంతో మా కల నెరవేరింది. మా కుటుంబానికి ఉపాధి కలిగింది. సీఎం జగనన్నకు రుణపడి ఉంటాం.

--కిల్లో లలిత, మొరిగూడ గ్రామం, అరకులోయ

రహదారులు బాగుపడ్డాయి



గత టీడీపీ ప్రభుత్వంలో అధ్వాన రహదారులతో చాలా ఇబ్బందులు పడ్డాం. చాలా ప్రాంతాలకు కనీస అంబులెన్స్ సర్వీసులు ఉండేవి కావు. అయితే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలో వచ్చాక శివారు గ్రామాలకు రోడ్లు వచ్చాయి. రవాణా సదుపాయం అందుబాటులోకి వచ్చింది. గ్రామాల్లో రహదారులు బాగుపడడంతో ఆనందంగా ఉంది.

– మోహన్‌పొద్దు, చినలబుడు పంచాయతీ, అరకులోయ

నాణ్యత ప్రమాణాలతో రోడ్లు



మండలంలో చేపడుతున్న రహదారుల పనుల్లో ఉత్తమ నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నాం. ఇప్పటికే చాలా ప్రాంతాల్లో రోడ్ల పూర్తయ్యాయి. మరికొన్ని చోట్ల పనులు జరుగుతున్నాయి. ప్రభుత్వ ఆదేశాలకనగుణంగా గడువులోగా పనులు పూర్తి చేస్తాం. ఏజెన్సీలోని శివారు గ్రామాల్లోనూ రహదారి పనులు జరుగుతున్నాయి. రోడ్లుతో పాటు కల్వర్టులు, వంతెన పనులు చేపడుతున్నాం.

– ఎం.సుబ్బారావు, డీఈ, ట్రైబల్ వెల్ఫేర్

క్లుప్తంగా

ఆడుదాం ఆంధ్రాను విజయవంతం చేయాలి



క్రీడా కిట్లను పంపిణీ చేస్తున్న ఎంపీపీ కుమారి, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు

గూడెంకొత్తవీధి: వైస్సార్‌సీపీ ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఇందుకోసం ప్రత్యేకంగా ఆడుదాం ఆంద్రా కార్యక్రమాన్ని అమలుచేస్తున్నట్టు ఎంపీపీ బోయినకుమారి చెప్పారు. ఈకార్యక్రమానికి సంబంధించి ప్రభుత్వం సచివాలయాలకు పంపిణీ చేసిన క్రీడా సామాగ్రిని సంబంధిత సిబ్బందికి శుక్రవారం పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ ఆడుదాం ఆంద్రా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నేడు అంబలం పూజ

జి.మాడుగుల: స్థానిక రామాలయం ప్రాంగణంలో శనివారం అయ్యప్పస్వామి అంబలం పూజా కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు, మాజీ ఎంపీపీ మత్స్యరాస వెంకటగంగరాజు తెలిపారు. చోడవరం మండలం చాకిపల్లి గ్రామానికి చెందిన జిక్కి గురుస్వామి శిష్యబృందం వెంకటరమణ గురుస్వామి గానామృతంతో అంబలం పూజ జరుగుతుందన్నారు. జిల్లాలో గల అయ్యప్ప మాలధారులు, శివస్వామి మాల ధారణ చేసిన స్వాములు అంబలం పూజా కార్యక్రమంలో పాల్గొవాలని ఆయన కోరారు.

100 బస్తాల సిమెంట్ పంపిణీ

సాక్షి,పాడేరు: పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయం నిర్మాణానికి గాను సిమెంట్ వ్యాపారి వెంకునాయుడు, ఈశ్వరమ్మ దంపతులు 100 బస్తాల సిమెంట్‌ను విరాళంగా శుక్రవారం ఆలయ కమిటీకి పంపిణీ చేశారు.ఆలయ కమిటీ ప్రతినిధులు కొట్టగుల్లి సుబ్బారావు, అనిల్‌కుమార్. కుసుమా, రవి తదితరులు అభినందనలు తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు



అంగన్‌వాడీ సిబ్బందికి నియామకపత్రాన్ని అందజేస్తున్న ఎంపీపీ మురళీ

దేవీపట్నం: ప్రభుత్వం నాడు-నేడు ద్వారా అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేసే దిశగా చర్యలు చేపట్టిందని దేవీపట్నం ఎంపీపీ కుంజం మురళీ అన్నారు. ఇందుకూరుపేటలో జరిగిన కార్యక్రమంలో దేవీపట్నం మండలం కొత్తగా ఇందుకూరు-2, చినరమణయ్యపేట- 1 ముగ్గురు అంగన్‌వాడీ హెల్పర్‌లకు నియామక పత్రాలను ఎంపీపీ అందజేశారు.సీడీపీవో సంధ్యారాణి, కన్వీనర్ బాబ్జి, సత్యనారాయణ, లక్ష్మణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి మండల స్థాయి క్రీడా పోటీలు

అరకులోయ టౌన్: మండల కేంద్రంలో దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నేటి నుంచి 4వ తేదీ వరకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్టు సంఘం వ్యవస్థాపకుడు ధర్మ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకుని క్రీడా పోటీలు నిర్వహిస్తున్నమన్నారు. విజేతలకు 7న కలెక్టర్ సుమిత్‌కుమార్, చేతుల మీదుగా బహుమతులు అందజేస్తామన్నారు, మరిన్ని వివరాల కోసం 9494669836, 9392115458 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

బస్సు యాత్రను విజయవంతం చేయాలి



అనంతగిరిలో పార్టీ శ్రేణులతో ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

అనంతగిరి: మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు రేగబోయిన స్వామి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలోని ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ హుకుంపేట మండలంలోని ఈనెల 12న సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేసేందుకు అందరూ కృషి చేయాలని కోరారు. ఎంపీపీ శెట్టి నీలవేణి, వైస్ ఎంపీపీ జయవర్ధిని, ఎంపీటీసీ సభ్యులు మితుల, ఆశోక్, తౌటినాయుడు, సర్పంచులు పి.అప్పారావు, ఎం.అప్పారావు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పూజలు

వై.రామవరం: మండలంలోని యార్లగడ్డలో గుర మంద విశ్వనాథుని ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. పూజారి రామకృష్ణశర్మ ఆధ్వర్యంలో జరిగిన చండీహోమం, రుద్రాభిషేకం, శివపార్వతుల కల్యాణం తదితర కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మధ్యాహ్నం భారీ అన్నసమారాధన కార్యక్రమం జరిగింది. సర్పంచ్ పద్మావతి భక్తులతో కలిసి పూజలు చేశారు.



పూజల్లో పాల్గొన్న భక్తులు

జగనన్న పాలన దేశానికే ఆదర్శం



జి.మాడుగులలో పథకాల బోర్డును ప్రదర్శిస్తున్న వైస్ ఎంపీపీ సత్యనారాయణ తదితరులు



రావణాపల్లిలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ రమేష్, నేతలు



వంతాలలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న నేతలు

జి.మాడుగుల: జిల్లాలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో చేపడుతున్న ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. పలుచోట్ల శనివారం జరిగిన కార్యక్రమాల్లో పార్టీ జెండా, సంక్షేమ పథకాల బోర్డును నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు తదితరలు మాట్లాడుతూ పారదర్శకంగా అన్ని వర్గాల సంక్షేమ పథకాలు అందిస్తున్న జగనన్న పాలన దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు మత్స్యకొండం నాయుడు,జెసీఎస్ కళ్యాణం, ఎంపీటీసీ సభ్యులు చిన్నారావు, జిల్లా పార్టీ సభ్యులు అంద్రయ్య, వైస్ ఎంపీపీ సత్యనారాయణ నేతలు తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు: రావణాపల్లిలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బడుగు రమేష్, మండల పార్టీ అధ్యక్షుడు జల్లి బాబులు, ఏఎంసీ చైర్‌పర్సన్ రాజులమ్మ, కన్వీనర్ సుధాకర్, సర్పంచ్ రాజకుమారి, ఏఎంసీ చైర్మన్ అచ్యుత్ నేతలు పాల్గొన్నారు.

వీఆర్ పురం: రేఖపల్లిలో జరిగిన కార్యక్రమంలో కన్వీనర్ సత్తిబాబు, వైస్ ఎంపీపీ భవానీ, ఎంపీటీసీ సభ్యురాలు విజయలక్ష్మి, సర్పంచ్ రామారావు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చింతూరు: ఏ.జి.కోడేరులో జరిగిన కార్యక్రమంలో ఎస్టీ కమీషన్ సభ్యుడు చిచ్చడి మురళి, ఎంపీపీ సవలం అమల, వైస్ ఎంపీపీ సుధాకర్, కన్వీనర్ రామలింగారెడ్డి, రాంప్రసాద్, కార్యదర్శి ప్రసాదరావు నేతలు పాల్గొన్నారు.



రేఖపల్లిలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు ,ప్రజాప్రతినిధులు



చింతూరు సచివాలయం వద్ద పథకాల బోర్డును ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా రమేష్

హుకుంపేట: పంచాయతీ రాజ్ ఛాంబర్ అరుకు నియోజకవర్గం మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా రేగం రమేష్ ,ప్రధాన కార్యదర్శిగా సమిడ వెంకట పూర్ణిమలకు సర్పంచ్‌లు శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఆంధ్రప్రదేశ్ పంచాయితీ చాంబర్ ఉపాధ్యాక్షుడు నాగరాజు,తరుణ్‌కుమార్‌లను ఎన్నుకున్నారు. వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



రమేష్‌ను సన్మానిస్తున్న సర్పంచ్‌లు

ఎయిడ్స్‌పై అవగాహన అవసరం



అరకు సంతబయలులో ర్యాలీ చేస్తున్న సర్పంచ్ శారధ వైద్య సిబ్బంది



డి.భీమవరంలో ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది



ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది, విద్యార్థులు



ర్యాలీ నిర్వహిస్తున్న గౌరిదేవిపేట పీహెచ్‌సీ, సిబ్బంది



రాజవొమ్మంగిలో ర్యాలీ నిర్వహిస్తున్న సిబ్బంది



చింతూరులో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది



కూనవరంలో ర్యాలీ నిర్వహిస్తున్న సిబ్బంది



చింతపల్లిలో అవగాహన ర్యాలీ చేస్తున్న వైద్య సిబ్బంది



పెదవలసతో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

డుంబ్రిగుడ/అడ్డతీగల/చింతూరు/ఎటపాక/కూనవరం/చింతపల్లి రూరల్/జీకే వీధి/ముంచంగిపుట్టు/రాజవొమ్మంగి: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వాడవాడలా ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు మాట్లాడుతూ ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. హెచ్‌ఐవి ఎయిడ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ పుల్లయ్య, అరకు సర్పంచ్‌లు శారద, వైద్యాధికారులు రాంబాబు, కరుణ, ఎం.స్పందన, సౌమ్య, కోమలి, పృధ్వీషా, కృష్ణవంశీ, వివేక్ నాయక్ , గీతాంజలి, డాక్టర్లు ఉదయ్‌కుమార్, నిఖిల్, ప్రత్యూష్,విష్ణుప్రియ,దేవినాగ్,గౌతమి,ప్రశాంతి, సునీల్, రాజీవ్, ఉషశ్రీ,, సుష్మా, ప్రిన్సిపాల్ రత్న మాణిక్యం, సూపర్‌వైజర్లు పద్మ, శ్రీనివాస్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా అందజేత



చెక్కును అందజేస్తున్న ఎంపీపీ రమేష్, ఎంపీడీవో తదితరులు

కొయ్యూరు: మండలంలోని బూదరాళ్ల పంచాయతీ ఆశ కార్యకర్తగా పనిచేసిన నాగమణి కొద్ది నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. దీంతో ఆమె భర్త రామచంద్రరావుకు ప్రభుత్వం మంజూరు చేసిన వైఎస్సార్ బీమా సొమ్ము రూ.5లక్షల చెక్కును ఎంపీపీ బడుగు రమేష్ అందజేశారు. ఎంపీపీ రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం బాధితులకు అండగా నిలుస్తోందన్నారు. ఎంపీడీవో లాలం సీతయ్య, ఏవో బాలమురళీకృష్ణ, శ్రీను, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

హుకుంపేట/వై.రామవరం: హుకుంపేట, వై.రామవరం ప్రాంతాల్లో ఓటు హక్కు ప్రాధాన్యతపై అధికారులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న తహసీల్దార్లు రాజ్యలక్ష్మి, సీహెచ్.శ్రీనివాసరావు మాట్లాడుతూ అర్హులైన వారు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అర్హులు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటింటికీ కుళాయి

సీలేరు: దారకొండ పంచాయతీ పెంతలగెడ్డ గ్రామంలో జల్‌జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కుళాయి ఏర్పాటుకు పైపులైన్ పనులకు రూ.7.5లక్షలను ప్రభుత్వం మంజూరుచేసినట్టు సర్పంచ్ నడిగొట్ల రాజు అన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇంటింటికీ కుళాయి పనులు చేపడుతున్నట్టు చెప్పారు. ట్యాంకు నిర్మించి తాగునీరు సరఫరాపై స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.

అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు

అరకులోయ రూరల్: మండల కేంద్రంలో కొండవీధిలో నివాసముంటున్న గిరిజనేతరుడు అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గిరిజన సంఘం మండల అధ్యక్షుడు బుజ్జిబాబు, నాయకుడు జగన్నాథం తదితరులు డీటీ మత్స్యరాజుకు వినతిపత్రం అందజేశారు. గిరిజనేతరులు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని, అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

కార్మికులకు బూట్లు పంపిణీ

రాజవొమ్మంగి: భవన నిర్మాణ కార్మికులు ప్రమాదాల బారిన పడకూడదనే ఉద్దేశంతో సేవారధి స్వచ్ఛంద సంస్థ కో-ఆర్డినేటర్ తాపీమేస్త్రీల సంఘం సభ్యులకు బూట్లు, గ్లౌజ్‌లను శుక్రవారం అందజేశారు.కార్మికులు పని ప్రదేశాల్లో జాగ్రత్తలు పాటించాలన్నారు. వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సూచనలు

గూడెంకొత్తవీధి: ప్రభుత్వం వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు అవసరమైన అన్ని ప్రోత్సహకాలు అందిస్తుందని గూడెంకొత్తవీధి మండల వ్యవసాయాధికారి మధుసూధనరావు అన్నారు. శుక్రవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రైతులకు సూచనలిచ్చారు.